# కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించండి



చేర్యాలలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- కక్ష గట్టి.. జట్టుకడుతున్న ప్రతిపక్షాలు
- అభివృద్ధి చూసి ఓటు వేయాలి
- చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాలలో పల్లా విస్తృత ప్రచారం
- బతుకమ్మలు, బోనాలతో భారీగా తరలివచ్చిన మహిళలు

చేర్యాల, నవంబర్ 8 : తెలంగాణ సమగ్రాభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం చేర్యాల మున్సిపాలిటీలోని 1,2,3,4,5,6,11,12 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు సిద్ధయ్య, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి పల్లా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు ఎంతో కీలకమని, ఢిల్లీ దొరలు తెలంగాణపై కక్ష గట్టి, జట్టుకడుతూ బీఆర్ఎస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు డబ్బుతో రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతు చనిపోతే వారం రోజుల్లో రైతుబీమా డబ్బులు రూ.5 లక్షలు బాధిత కుటుంబం ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. పింఛన్ రానివారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ ఇస్తామన్నారు.

**చేర్యాల రెవెన్యూ డివిజన్ ఖాయమైంది..**

నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేర్యాలను మండల స్థాయికి తీసుకుపోయిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జనగామ ఎన్నికల ప్రచార సభలో సీఎం కేసీఆర్ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి ఎన్నికల కోడ్ రాకముందే రూ.10 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ, సిద్దిపేట జాతీయ రహదారి పనులు సకాలంలో పూర్తి చేస్తామని, ప్రజలకు అన్ని వసతులు కల్పించేందుకు తాను కృషి చేస్తున్నానని తెలిపారు. అంతకుముందు మహమ్మాయి, బ్రహ్మగారి, మార్కండేయ, వేణుగోపాలస్వామి ఆలయాల్లో పల్లా ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ రంజితాకృష్ణమూర్తి, కొండయ్య, అంజయ్య, హరి, జుబేదాఎక్బాల్, సిద్ధిరాములు, మానస, పావని, నర్ర ఐలయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పర్వతాలు, గదరాజు చందు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌రావు, నాయకులు మెరుగు శ్రీనివాస్‌గౌడ్, వకులాభరణం నర్సయ్య, మధు, గురువయ్య, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 8 : మద్దూరు మండలం వంగపల్లి గ్రామ పరిధిలోని ఉప్పరోనిగడ్డకు చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమిరె రామస్వామి మేకల రాజు, గుర్గం కొమురయ్య, యాదగిరి, ఏలియా, సుధాకర్, అనిల్, అంతయ్య, సంపత్, కృష్ణ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరి అంబటి అంజయ్యగౌడ్..**

బీసీ సంక్షేమ సమితి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి అంబటి అంజయ్యగౌడ్, బహుజన సమాజ్ పార్టీ చేర్యాల మండల నాయకుడు మేర్గోజు రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేర్యాలకు చెందిన ఇరువురు నాయకులు బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, అమర్‌గౌడ్, బాబు, యాట భిక్షపతి, ఉమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



మద్దూరు : గాగిల్లాపూర్‌లో ఉపాధి కూలీలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న సంతోష్‌కుమార్

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 8 : మద్దూరు మండలం గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కా ర్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణీచంద్రమౌళి, ఉపసర్పంచ్ మాధవీగోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్ ఉమామహేశ్వర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేశ్, నాయకులు పాల్గొన్నారు. రేబర్తి గ్రామంలో సర్పంచ్ సవితాచంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచ్ భూపతి, నాయకులు కమలాకర్, లింగారెడ్డి పాల్గొన్నారు. ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలో మాజీ సర్పంచ్ రాజమల్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## సీసీఐ కేంద్రాల్లోనే పత్తికి మద్దతు ధర



పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న అధికారులు

చేర్యాల, నవంబర్ 7 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాల్లోనే రైతులు తాము పండించిన పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కొండపాక మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాలలోని స్వాతి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సీసీఐ ఇన్‌చార్జి సాయిచందుతో కలిసి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పత్తి పంట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాబడిందో.. లేదో.. వ్యవసాయశాఖ అధికారుల వద్ద చూసుకోవాలన్నారు. ఒకవేళ నమోదు కాకపోతే ఆధార్ సెంటర్‌కు వెళ్లి నమోదు చేసుకొని మరుసటి రోజు దగ్గరలో ఉన్న పత్తి మిల్లులో పత్తిని అమ్ముకోవాలని సూచించారు. 8 శాతం తేమ మించకుండా ఇంటి వద్ద పత్తిని ఆరబెట్టుకొని మిల్లులకు తీసుకురావాలని చెప్పారు. సీసీఐ కేంద్రాల్లో క్వింటాల్ పత్తికి రూ.7020 మద్దతు ధర పొందాలని తెలిపారు.

## ఎంపీపీ కుటుంబానికి మంత్రి పరామర్శ



ఎంపీపీ సుగుణాదుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : కొండపాక ఎంపీపీ ర్యాగల సుగుణ మామ, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య తండ్రి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు బుధవారం బందారం గ్రామానికి వెళ్లి దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుర్గయ్య కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని మంత్రి సూచించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నాగపురి విద్యార్థులు

చేర్యాల, నవంబర్ 8 : మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎలికట్టె ఐలయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన డి.హారిక, కె.మౌనిక, టి.బాలు(అండర్ 14), డి.వైష్ణవి, బి.శ్రీజ(అండర్ 17) ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలో వెస్లీ కళాశాలలో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి పోటీల్లో నాగపురి విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ కరుణాకర్, సర్పంచ్ సంతోషీకరుణాకర్, టీచర్లు అభినందించారు.

## జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



గజ్వేల్ : మక్తామాసాన్‌పల్లిలో ఓటు అడుగుతున్న ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, నాయకులు

గజ్వేల్‌అర్బన్/గజ్వేల్ అర్బన్/వర్గల్/మర్కూక్, నవంబర్ 8 : గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరందుకున్నది. బుధవారం గజ్వేల్ నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులు, యువతను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచార రథాన్ని వాడవాడలా తిప్పుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు, టైలరింగ్, బేకరీలు, కిరాణం, మోచి తదితర వృత్తిదారులతోపాటు తాపీమేస్త్రీ, దివ్యాంగులు, వృద్ధులను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.



గజ్వేల్ అర్బన్ : యువతతో కలిసి మాట్లాడుతున్న కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌గుప్తా



వర్గల్ : తున్కిఖల్సాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మర్కూక్ : ఇప్పలగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు